సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
సోమవారం 29, జూలై 2024 పేజీలు : 4


2లో..

## అబ్దుల్ కలాం ఆశయ సాధనే యువత ధ్యేయం కావాలి

- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
- అబ్దుల్ కలాం స్ఫూర్తి గీతం "కలామిజం' సాంగ్ సిడిని ఆవిష్కరించిన తెలంగాణ డిప్యూటీ సీఎం..



# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

2లో..

పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత పాలేరులో సైడ్ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా వరకు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పల్లెల్లో మురుగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఇందుకోసం సీసీ, బీటీ రోడ్ల వెంట, వీధుల్లో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు. పారిశుధ్య సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

- ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్) కూసుమంచి



### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రక్రియను
# వేగవంతం చేయండి

- ఖమ్మం కలెక్టర్ ముజామిల్ ఖాన్‌కు మంత్రి తుమ్మల ఆదేశాలు
- ఖమ్మం నియోజక వర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమస్యల పై జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ తో మంత్రి తుమ్మల సమీక్ష

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** జర్నలిస్ట్ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి సత్వరమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ తో క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో చర్చించి ఖమ్మం నగరంలో అవసరమున్న చోట ఖబరస్థాన్, షాది ఖానా ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం ఉండేలా చూడాలన్నారు. శిథిలావస్థ లో ఉన్న సోషల్ వెల్ఫేర్ , మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ తో పాటు ఇతర ప్రభుత్వ స్కూల్స్ ఏవైనా ఉంటే తక్షణమే ఖాళీ చేసి వాటిని కూల గొట్టి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అవసరమున్న చోట తాత్కాలిక భవనాల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలనీ మంత్రి తుమ్మల సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ లో శానిటేషన్ విషయంలో అపరిశుభ్రత ఉందని, అసౌకర్యంగా ఉందని ప్రజల నుంచి పిర్యాదులు ఉన్నాయని... మున్సిపల్ కమిషనర్ సత్వరమే చర్యలు మిగతా2 లో..

## అమ్మవారి సేవలో మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** హైదరాబాద్ శాలిబండ హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలోని బోనాల జాతర లో పాల్గొని ఐటి. పరిశ్రమల. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు రామగుండం శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి మరియు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్‌కి స్వాగతం పలికిన దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ శైలజ రామయ్యర్-అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. - మంత్రి శ్రీధర్ బాబు గారి వెంట ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఉన్నారు.

## సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతాంగానికి నిరందించే విషయంలో వెనక్కు తగ్గేదేలే

- బాధ్యతతో పని చేస్తేనే ప్రజా సమస్యలకు పరిస్కారం
- సీజనల్ వ్యాధులు పట్ల వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలి
- ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు సమిష్టిగా కృషిచేయాలి
- జడ్పి చైర్మన్ పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



2లో..

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రభుత్వ సేవలపట్ల ప్రజల్లో విశ్వాసం కలుగుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, తమది మాటల ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపుతున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని ప్రకటించారు.



**37 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేటు హాస్పిటళ్ళలో చికిత్స చేయించుకున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు 37 మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. తద్వారా మొత్తం రూ. 8,16,500 లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామ సహాయం మాధవి రెడ్డి, హాఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, యడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి , మామిడి వెంకన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.






# పెద్ది వసంత ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 28(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ట్రస్ట్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ ఆధ్వర్యంలో మండలంలో మెడికల్ క్యాంపులు, పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ, నిత్యవసర సరుకుల పంపిణీ, ఇతర సామాజిక సేవ కార్యక్రమాలు గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన చల్లూరి రమేష్, కొప్పూరు గ్రామంలో ఇటీవల మరణించిన కొండూరు శివలింగ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ గా ఉంటూ మండలంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ట్రస్ట్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ సేవలను మండల వ్యాప్తంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, పొన్నాల మురళి, బొల్లంపల్లి రాజయ్య, గూల్ల పూర్ణచందర్, సట్ల మధు బొల్లంపల్లి కాంతారావు, హరికృష్ణ, చిలుక ప్రమోద్, అంబాల భాస్కర్, సీతంపేట భాస్కర్, కొయ్యడ జనార్ధన్, మంద సమ్మయ్య, పరకాల కొమురయ్య, గట్టు ప్రభాకర్, మంద కరం చంద్, ఆడెపు వెంకటయ్య, తాళ్లపల్లి కొమురయ్య, తూముల రాజమౌళి, గడిపే బిక్షపతి, గడిపే మొగిలి, సుంచు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి దిష్టికుంభం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్






**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై – 28 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో ఆదివారం రోజున నిర్వహించిన మహాలక్ష్మి దిష్టికుంభం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణం జగరగలని వారు చేస్తున్న కార్యక్రమం అభినందనీయం అన్నారు..ఆషాడమాసంలో పల్లె నుంచి మొదలకొని పట్నం వరకు బోనాలు సమర్పించడం మన సంప్రదాయనికి ప్రతీక అన్నారు. ఆధ్యాత్మిక చింతనలో,సామాజిక సేవలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు.. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి రైతు వర్గంతో పాటు అందరూ బాగుండాలని ఆకాంక్షించారు..అనంతరం ప్రభుత్వ విప్ ను ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు..

## అబ్దుల్ కలాం ఆశయ సాధనే యువత ధ్యేయం కావాలి



**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** ప్రపంచ వేదికలపై భారత్ గర్వకారణానికి మూల పురుషుడు అయిన నేటి యువతకు నిజమైన స్ఫూర్తి ప్రధాత, దేశం గర్వించ దగ్గ గొప్ప దేశభక్తులు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చూపిన బాటలో నడుస్తూ దేశ ప్రగతిలో యువత భాగసామ్యం కావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క దేశ యువతకు పిలుపు నిచ్చారు . వైబ్రంట్స్ ఆఫ్ కలామ్ ఆర్గనైజేషన్ ఆధర్యంలో సంస్థ వ్యవస్థాపకులు విజయ్ కలాం నాయకత్వ%శీ%లో హైదరాబాద్ లోని "ప్రజాభవన్" లో 9వ వర్ధంతి వేడుకలు జరిగాయి . డిప్యూటీ సీఎం ముఖ్య అతిధిగా హాజరయ్యారు . ప్రముఖ సినీ సంగీత దర్శకులు చరణ్ అర్జున్ సంగీతం అందించి స్వర పరిచిన అబ్దుల్ కలాం స్ఫూర్తి గీతం "కలామిజం' సిడిని ఆవిష్కరించారు . వైబ్రేట్స్ ఆఫ్ కలామ్ సంస్థ ఇంత చక్కని స్ఫూర్తి గీతాన్ని యువత కోసం రూపొందించడం అభినందించ తగిన విషయమని కొనియాడారు . ఈ కార్యక్రమాలో సంస్థ బాధ్యులు ట్రస్టీ తొళ్ళ శ్రీను , సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రతినిది ఓరుగ%శీ%టి రంజిత్ , జహీర్ పాషా , కిషోర్ , శివ , శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు . కలాం చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు .

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మం నగరంలో వరద నీరు ఎక్కడ నిలవకుండా డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా మెరుగు పరచాలని సూచించారు. సారథి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సత్వరమే ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. గోళ్ళ పాడు ఛానల్ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ స్థలాల్లో పరిశుభ్రత ఉండేలా యజమానులకు తగిన ఆదేశాలు జారీ చేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పౌర సమాజానికి పెను విపత్తుగా మారిన గంజాయి డ్రగ్స్ మహమ్మారి ఖమ్మం లో కనపడకుండా చేయాలన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ ప్రజలకు ఆహ్లాదం పంచేలా మౌలిక వసతుల కల్పన చేయాలని.. మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు రహదారి మంజూరు అయింది నిర్మాణం సత్వరమే చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారు. అర్బన్ పార్క్ లో ఆహ్లాదం కోసం ఏయే శాఖలు నిర్మాణం చేపట్టాలో శాఖల వారీగా నివేదిక తయారు చేయాలని.. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను మణి హారంలా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు...

## సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతాంగానికి నిరందించే విషయంలో వెనక్కు తగ్గేదేలే

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగూడెం క్లబ్ లో జెడ్పిచైర్ పర్సన్ కె.చంద్రశేఖర్ రావు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు సమిష్టిగా కృషిచేయాల్సిన భాద్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, మున్సిపల్, గ్రామపంచాయతి శాఖల పారిశుద్ధ్య విభాగాలు, అటవీశాఖలు కీలకమైనవని ఈ శాఖలు ప్రజాక్షేత్రంలో ఉండేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చడం ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీటి అవసరాలు తీరతాయనే విషయాన్ని పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసికెళ్ళానని, ఈ విషయంలో వెనక్కుతగ్గేదిలేదన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని, పోడు భూముల విషయంలో అటవీశాఖ సంయమనం పాటించాల్సి వుందన్నారు. మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని సూచించారు. అనంతరం పాలక మండలి సభ్యులు కూనంనేని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, పలుశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వం చాటేవే పండుగలు

**- ప్రతి ఒక్కరూ సంతోషంగా కలిసికట్టుగా పండుగలను జరుపుకోవాలి**
**- సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం**
**కొత్తగూడెం ఎమ్మెల్యే సభ్యులు: కూనంనేని**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.28/ అక్షరం న్యూస్** : పూర్వికులనుంచి వస్తున్న ఆచార వ్యవహారాలు, సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని బూదిదగడ్డ ఏరియా మహంకాళి దేవాలయంలో జగురుతున్న ఆషాఢమాసం బోనాలజాతర సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ఆలయంలో జరిగిన చండీ హెూమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు, అర్చకులు కూనంనేనిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేశాలు వీడనాడి ప్రతిఒక్కరు భక్తిమార్గంలో నడిస్తే సమాజం ప్రశాతంగా ఉంటుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతి ఒక్కరు సంతోషంగా చేసుకునే పండుగను కసికట్టుగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, నాయకులు పలనాటి ప్రశాంత్, గొనె సురేష్, ప్రధాన అర్చకులు నరేంద్ర భవాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు









**జ్యోతి నగర్ జులై 28**
**పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:**
తెలంగాణ బోనాల సందర్భంగా ఎన్టిపిసి జ్యోతి నగర్ పరిసర గ్రామాల గౌడ కుల బంధువుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ నుండి భీమునిపట్నం కట్టె మిషన్లో గల రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం లో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆలయం వరకు బోనాలతో, పోతురాజుల వేషధారణలతో, శివసత్తుల నృత్యాలతో బోనాలను తీసుకువెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు ఇంటి ఇంటికి ఒక బోనం తీసుకు వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు గౌడ బంధువులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ గౌడ్ యాదగిరి గౌడ్ సురేందర్ గౌడ్ భరత్ గౌడ్ దేవేందర్ గౌడ్ బలరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం భూమి పూజ



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 28(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఆరు ఓపెన్ జిమ్ సెంటర్లు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ తెలిపారు. గురువారం మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో భూమిపూజ చేసి ఓపెన్ జిమ్ సెంటర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమదేవరపల్లి కేంద్రంతో పాటు, ములుకనూరు, గట్లనర్సింగాపూర్, కొత్తకొండ, కొత్తపల్లి, కొప్పూర్ గ్రామాలలో జిమ్ సెంటర్ పనులు మొదలైనట్లు తెలిపారు. ఎన్ డి ఎఫ్ నిధులతో ఒక్కో సెంటర్ ఏర్పాటు కోసం రూ.5 లక్షలు ప్రభుత్వం కేటాయించిందన్నారు. మండలంలో మొత్తం రూ. 30 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్ సెంటర్లు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, పొన్నాల మురళి, బొల్లంపల్లి రాజయ్య, గూళ్ల పూర్ణచందర్, బొల్లంపల్లి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర, జాతీయ కార్యవర్గంలో ఎన్నికైన అయ్యప్ప సేవకులు



**జ్యోతి నగర్ జూలై 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ, రాష్ట్ర నూతన కార్యవర్గంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని అయ్యప్ప సేవకులు నియామకం అయ్యారు. ఆదివారం ఖమ్మం లో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర, జాతీయ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన జాతీయ కౌన్సిల్లో పెద్దపల్లి జిల్లా నుండి అయ్యప్ప సేవకులు ఇద్దరికీ చోటు దక్కింది. జాతీయ కార్యవర్గ సభ్యునిగా చల్లా రవీందర్ రెడ్డి తో పాటు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా జనగామ తిరుపతిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శబరిమల లోని నారాయణ తోడ్ లో అయ్యప్ప స్వామి అన్నదాన మందిరాన్ని నిర్మిస్తున్నట్లు, దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అలాగే ఆగస్టులో 10, 11తేదీలలో తమిళనాడు రాష్ట్రంలో లోని కాంచీపురంలో జరిగే కౌన్సిల్ మీటింగ్ కు హాజరుకావాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోబడ్డ చల్లా రవీందర్ రెడ్డి తో పాటు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోబడ్డ జనగామ తిరుపతిలను అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాసు, జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల రావు శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రామగుండం ప్రాంత ప్రతినిధులు వడ్డేపల్లి దినేష్ కుమార్, తుమ్మ సురేష్ కుమార్, పర్స రామస్వామి, జాతీయ కోశాధికారి ఎల్ ఆర్ రాజు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లం రాజు, ప్రధాన కార్యదర్శి కర్క సిద్దు, కోశాధికారి మూడ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, తదితర రాష్ట్రల నుండి ఎబిఎపి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి బోనాలు





**జ్యోతి నగర్ జులై 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా గోదావరిఖని గంగానగార్ లో గల పెద్దమ్మ తల్లి ఆలయానికి ఆదివారం కందుల సంధ్యారాణి, సింగర్ కనుకవ్వ ముదిరాజ్ కుల మహిళలతో కలిసి ఆటా, పాటలతో సందడి చేస్తూ... బోనం ఎత్తుకొని దేవాలయానికి చేరుకున్నారు.ఆలయ చైర్మన్ సబ్బు మల్లయ్య వారిని ఆహ్వానించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ రామగుండం ప్రజలు సుభిక్షంగా ఉండాలి. గత యేడు వరదలు వచ్చినా గోదావరి ఒడ్డున నెలకొన్న అమ్మవార్ల దయవల్లనే ఏ కీడు జరగలేదు. ఇలానే అమ్మవారి ఆశీర్వాదం మన రామగుండం ప్రజల మీద, పిల్ల, పాపల మీద చల్లగా ఉండాలి. వర్షాలు మెండుగా కురిసి రైతుల కుటుంబాల్లో సంతోషం నెలకొల్పాలి అని భక్తితో ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ కందుల సంధ్యారాణి దంపతులను శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జంగపెల్లి సరోజన,అనవేని సంధ్యారాణి,మల్లయ్య,పిట్టల ఇస్తారి,కొలకని సాంభయ్య,రావుల స్వరాజ్,పిట్టల శంకరయ్య,దండు రవి,ఆషావేని రాజయ్య,పాసవేని రాజన్న,రాజశేఖర్,బోళ్ల లక్ష్మీనారాయణ,జంగపెల్లి క్రిష్ణ తదితరులు పాల్గోన్నారు.